## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :111 | సోమవారం, నవంబర్ 18, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## 67.72 లక్షల ఇళ్లలో

# సర్వే పూర్తి



**58.3 శాతం పూర్తయిన ఇంటింటి కుటుంబ సర్వే**
**87.1 శాతంతో మొదటి స్థానంలో ములుగు జిల్లా**
**38.3%తో చిట్ట చివరన గ్రేటర్ హైదరాబాద్**

**హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఇప్పటివరకు 58.3 శాతం పూర్తయింది. ఈ నెల 6వ తేదీన సర్వే ప్రారంభం కాగా... తొలి మూడు రోజులు ఇళ్ల గుర్తింపు, స్టికర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు. 9వ తేదీ నుంచి కుటుంబాల వివరాలు సేకరించి నమోదుచేసే ప్రక్రియ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,16,14,349 ఇళ్లను గుర్తించగా, ఆదివారం సాయంత్రానికి 67,72,246 ఇళ్లలో సర్వే ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సర్వేలో 87,807 మంది ఎన్యుమరేటర్లు, 8,788 మంది పర్యవేక్షకులు పాల్గొంటున్నారు.**

### సర్వేలో కీలకాంశాలు..

- సర్వేలో భాగంగా గుర్తించిన మొత్తం ఇళ్లు: 1,16,14,349. ఇందులో గ్రామీణ ప్రాంతంలో 64,41,183, పట్టణ ప్రాంతంలో 51,73,166 ఇళ్లు ఉన్నాయి.
- రాష్ట్రాన్ని 92,901 బ్లాకులుగా విభజించారు. ఇందులో గ్రామీణ ప్రాంతంలో 52,493, పట్టణ ప్రాంతంలో 40,408 బ్లాకులున్నాయి.
- సర్వేలో 87,807 మంది ఎన్యుమరేటర్లు పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతంలో 47,561 మంది, పట్టణ ప్రాంతంలో 40,246 మంది ప్రజల వివరాలు సేకరిస్తున్నారు.
- సర్వే తీరును సమన్వయం చేసేందుకు 8,788 మంది పర్యవేక్షకులను ప్రభుత్వం నియమించింది. ఇందులో 4,947 మంది గ్రామాల్లో, 3,841 మంది పట్టణ ప్రాంతంలో ఉన్నారు.
- ఆదివారం నాటికి ములుగు జిల్లాలో అత్యధికంగా 87.1 శాతం సర్వే పూర్తయింది. ఆ తర్వాత స్థానంలో నల్లగొండ జిల్లా 81.4 శాతం, జనగామ 77.6 శాతం, మంచిర్యాల 74.8 శాతం, పెద్దపల్లి జిల్లాలో 74.3 శాతం సర్వే పూర్తయింది. అత్యధిక జనసాంద్రత ఉన్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రం ఇప్పటివరకు 38.3 శాతం మాత్రమే పూర్తయినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## సూత్రధారి తాడేపల్లిగూడెంలో?


# సర్దుబాటు అనంతరాజుపేట ఉద్యానవనంలో?

**డాక్టర్ వైయస్సార్ ఉద్యాన కళాశాలలో..!**
**ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులను..**
**లంచాలతో నియామకం..?**

**మునుపటి ఆగస్టు 15 రోజు,**
**స్వతంత్ర దినోత్సవం**
**రోజునే ఉద్యోగాలు నియామకం..**


**వైయస్సార్ హార్టికల్చర్**
**యూనివర్సిటీకి, అతనే రాజు.. అతనే మంత్రి..?**

**ఇంతకు మునుపు కాంట్రాక్టర్**
**ఔట్ సార్సింగ్ ఉద్యోగస్తులును కూడా,**
**పర్మినెంట్ చేసిన వైనం.. ఆలస్యంగా వెలుగులోకి..**









అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 16 జనసముద్రం న్యూస్ ని ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో అనంతరాజుపేట పంచాయితీ..

"డాక్టర్ వై ఎస్ ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ"... లో అనేక మంది ఔటుసోర్సింగ్ క్రింద, ప్రైవేట్ ఎజన్సీస్ ద్వారా పనిచేసే వాళ్ళు.. అలానే "కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ అనంతరాజుపేట".. ఉమ్మడి కడప జిల్లాలో కూడా కొందరు ఔటసోర్సింగ్ లో పనిచేసేవాళ్ళు..! ఉన్నారు

అయితే 2019 నవంబర్ నెలలో ప్రస్తుతం ఔట్ సోర్సింగ్ క్రింద పనిచేసే వాళ్ళను ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్సడ్ సర్వీస్ (ఏ పీ సి ఓ ఎస్) క్రింద పనిచేసేటట్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఏ కాంట్రాక్ట్ ఉద్యోగి అప్కాస్ కిందకు వస్తాడో స్పష్టమైన మార్గదరకాలు అందులో పొందుపర్చడం జరిగింది కాని.. "అప్పుడు రిజిస్ట్రార్ గా ఉన్న గోపాల్ ప్రస్తుత ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ".. ప్రభుత్వం జారిచేసిన మార్గదర్శకాలను పట్టించుకోకుండా తన ఇష్టాను సరంగా యూనివర్సిటీకి ప్రభుత్వం మంజూరు చేసిన ఔట్ సోర్సింగ్ పోస్టులలో మరియు రెగ్యులర్ కాళీ పోస్టులలో పనిచేస్తున్న వారినే కాకుండా..? తనకు కావాల్సిన వారిని ఆప్కాస్ కింద నియమించడం కోసం వర్క్ కాంట్రాక్టులో రోజు వారి కూలిగా ఫీల్డ్ ఆపరేషన్ పనికి మరియు ఇతర పనులు చేసే వారిని మరియు సెక్యూరిటీ గార్డ్ లను కూడా అప్కాస్ ఉద్యోగిగా నియమించడం జరిగింది, ఇది ప్రభుత్వ మార్గదర్శకాలకు పూర్తి విరుద్ధం...??

(మిగతా 2వ పేజీలో)



## రేవంత్..
## ప్రజల్ని ఒప్పించి ప్రక్షాళన చెయ్

అలాగైతే మూసీ ప్రాజెక్టుకు మేం శ్రమదానం చేస్తాం
పేదల ఇళ్లను కూల్చివేయడమే ఇందిరమ్మ రాజ్యమా?
తీవ్ర మనోవేదనతో ఇప్పటికే 9 మంది మృతిచెందారు
బుల్డోజర్లు వచ్చినా ప్రజల వెంటే ఉంటాం: కిషన్‌రెడ్డి
రేవంత్‌రెడ్డి, కేటీఆర్.. ఇద్దరూ ముఖ్యమంత్రులే..
వారి కుటుంబాల మధ్య వ్యాపార సంబంధాలు రుజువు చేయలేకపోతే పదవి నుంచి తప్పుకొంటా: బండి



## సంపదపై బీజేపీ కన్ను: భట్టి

# అధికార లాంఛనాలతో నారా రామ్మూర్తి అంత్యక్రియలు

తమ్ముడి పాడె మోసిన చంద్రబాబు
కన్నీటి పర్యంతమైన ముఖ్యమంత్రి
నారావారిపల్లిలో
తల్లిదండ్రుల సమాధుల పక్కనే చితి ఏర్పాటు
నిప్పంటించిన రోహిత్, గిరీష్
మహారాష్ట్ర గవర్నర్ సహా
పలువురు రాజకీయ, సినీ ప్రముఖుల హాజరు



తిరుపతి, నవంబరు 17 : అనారోగ్యంతో కన్నుమూసిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, సీఎం చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడి పార్థివ దేహానికి ఆదివారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా నారావారిపల్లి లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దంపతులు, నారా, నందమూరి కుటుంబాలకు చెందిన వారు పాల్గొని రామ్మూర్తికి తుది వీడ్కోలు పలికారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో మృతి చెందిన రామ్మూర్తినాయుడి భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం మంత్రి నారా లోకేశ్,

(మిగతా 2వ పేజీలో)



# మోదీ నాయకత్వాన.. ప్రగతి పథంలో భారత్

**5 ట్రిలియన్ల ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలి: పవన్**
**నా పిల్లలతో మరాఠీలోనే మాట్లాడతా.. ఆ భాషపై గౌరవంతోనే నేర్చుకున్నా**
**హైదరాబాద్ నుంచి వచ్చినవారు మన సంస్కృతిని అగౌరవపరుస్తున్నారు**
**సనాతన ధర్మంపై దాడిచేస్తే ఊరుకోను..**
**కచ్చితంగా పోరాడతా: డిప్యూటీ సీఎం పవన్**
**మహాయుతి అభ్యర్థుల తరపున రెండో రోజూ ప్రచారం**

అమరావతి, నవంబరు 17 : మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం దేశాన్ని ప్రగతి పథాన తీసుకెళ్తోందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సుస్థిర పాలన, సమగ్ర అభివృద్ధితోనే బలమైన ఆర్థిక వ్యవస్థ సాధ్యమని చెప్పారు. భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలంటే కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, మహారాష్ట్ర మహాయుతి సర్కారు ఉండాలని ఆకాంక్షించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి అభ్యర్థుల తరపున ఆదివారం వరుసగా రెండో రోజూ ఆయన ప్రచారం నిర్వహించారు. చంద్రాపూర్ జిల్లా పరిధిలోని బల్లార్‌పూర్, పుణే కంటోన్మెంట్, చంద్రాపూర్ నియోజకవర్గాల్లో భారీ ర్యాలీ, బహిరంగ సభల్లో ప్రసంగించారు. బల్లార్‌పూర్ మినీ భారతదేశంలాంటిదని, ఇక్కడ అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, రకరకాల భాషలు మాట్లాడే ప్రజలు కలిసికట్టుగా

(మిగతా 2వ పేజీలో)

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం





## వివాహ వేడుకకు హాజరైన జిల్లా అధ్యక్షుడు, మరియు పామిడి టీడీపీ నాయకులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 17 ( పామిడి రూరల్ ) సొరకాయలపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు, ఆహ్వానం మేరకు తొండపాడు బోలికొండ రంగస్వామి దేవస్థానం నందు ఆర్యవైశ్య కళ్యాణ మండపం,లో జరుగు వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా,తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, వెంకటశివుడు యాదవ్, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల తెలుగుదేశం టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాస్ రెడ్డి, సొరకాయల పేట ఓబిరెడ్డి, అమాలి గోపాల్, మోహన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## నారా రామ్మూర్తి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చిరుమామిళ్ల

జనసముద్రం న్యూస్ మాచర్ల, నవంబర్ 17,



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి సోదరుడు నారా రామమూర్తి నాయుడి హఠాన్మరణం బాధాకరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చిరుమామిళ్ల మధుబాబు అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఆస్పత్రి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడబ్ల్యుసి మెంబర్, యన్ రఘువీరారెడ్డి

అగలి ప్రతినిధి జనసముద్రం దినపత్రిక, నవంబర్ 17

మడకశిర నియోజకవర్గం అగలి మండలం సరిహద్దుగల సిరా నగరంలో పి బ్యాడిగెర మాజీ సర్పంచ్ చిక్కవన్నప్ప నిర్మించిన విస్మయ ఆసుపత్రి ని కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి మెంబర్ యన్ రఘువీరారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జయచంద్ర, మరియు శ్రీ హనుమంతనాథ స్వామీజీ చేతులు మీదుగా ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది, ప్రారంభోత్సవం అనంతరం ముఖ్య అతిథులకు ఆసుపత్రి యాజమాన్యం సన్మానం చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘువీరారెడ్డి మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని యాజమాన్యానికి సలహా ఇచ్చారు,ఈ కార్యక్రమానికి అగలి మండల కాంగ్రెస్ కన్వీనర్ లోకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి టీ వన్నేశ్ గౌడ, కృష్ణప్ప దేవరాజ్ ,మారుతి, గౌడ, ప్రెస్ రాజన్న, తదితర నాయకులు పాల్గొన్నారు,

## నవంబర్ 19 నుంచి పురపాలక సంఘంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు : కమిషనర్



జనసముద్రం న్యూస్, మాచర్ల నవంబర్ 17. మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘంలో ఆధార్ క్యాంపులను ఈ నెల 19 నుంచి 22 వరకు అక్బర్ కాలనీ, సెరీన్ కాలనీ సచివాలయాలలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ పరిపాలన సంఘ పరిధిలోని ప్రజలు వారి ఆధార్ కార్డుల లో మార్పులు చేర్పులు చేసుకోవడానికి క్యాంపులలో పాల్గొనాలని సూచించారు. ప్రజలందరూ ప్రత్యేక ఆధార క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.



## మాచర్లలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు.

జన సముద్రం న్యూస్, మాచర్ల, నవంబర్ 17,,

కార్తీక మాసం సందర్భంగా ఆదివారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పలు దేవాలయాల్లో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజకార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆలయ అర్చకులు కొండవీటి రాఘవాచార్యులు ఆధ్వర్యంలో, ఇష్టకామేశ్వరి వీరభద్ర స్వామి దేవాలయంలో బత్తినపాటి భరణి ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి విశిష్టతను కథల రూపంలో భక్తులకు వివరించారు. ఈ పూజా కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం భక్తులకు కార్తిక సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి అమ్మవారి దేవాలయ అధ్యక్షులు భవనాశి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మా శెట్టి సైదారావు, కోశాధికారి సన్నిధి హనుమంతరావు, వీర భద్రస్వామి అభివృద్ధి కమిటీ సభ్యులు గంగిశెట్టి రాధాకృష్ణ మూర్తి, ఓబుల్ సిటీ హనుమంతరావు, పందిరి బాలగురవయ్య, ఓరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం.....!ప్రభుత్వం ఏదైనా

## మారని రెవిన్యూ సర్వేయర్ల తీరు.....?

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 16 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోనిఓబులవారిపల్లి మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం వచ్చినా అంతా మా ఇష్టం అనే రెవెన్యూ అధికారులు సర్వేయర్లు ప్రవర్తన లో మార్పు రాలేదని తెలుస్తోంది, గతంలో ఉన్న ఓ సర్వేయర్ నోటీసులు ఇవ్వకుండానే చిన్నవారం పాడు రెవెన్యూ పొలం 348లో కొందరు అగ్రవర్ణాల వారికి దళితుల భూములను అప్పనంగా ఆక్రమించేందుకు సహకరించి భూమి కొలతలు వేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనూ గాదెల రెవిన్యూ పొలం సర్వేనెంబర్ 10 21మరియు 10 23 భూములలో ఎటువంటి నోస్టాలు ఇవ్వకుండా ఆన్లైన్ అన్ని భూ రికార్డులు కోర్టు నుండి వచ్చిన డిగ్రీలు ఉన్నప్పటికీ కొంతమంది సంబంధిత సర్వేర్లు వీఆర్వోలు చొరవతో భూ ఆక్రమణదారులు భూములు ఆక్రమిస్తూ, అసలైన లబ్ధిదారులకు ఇబ్బందులు పెడుతూ. సహకరిస్తున్నట్లు భూ యజమానులు ఆరోపిస్తున్నారు.. భూములు విక్రయించి అసలైన ఓ



యజమానులకు తెలియకుండా భూములు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం ఏది ఏమైనా మండల స్థాయి రెవెన్యూ అధికారులు తాసిల్దార్ చొరవతో ఓ రికార్డులు పరిశీలించి భూమి ఆన్లైన్ పరిశీలించి సర్వే నోటీసులు పెంచి భూమి హద్దులు చూపించాలి గాని అంతా మా ఇష్టం అంటూ ఇష్టారాజ్యంగా రౌడీయిజంతో పనులు చేపిస్తున్నారని గత ప్రభుత్వంలో కూడా వైసీపీలో కొంతమంది నాయకులు భూములు ఆక్రమించి అన్యాక్రాంతం చేస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవచూపి భూఆక్రమణ దారుపై కొరడా దులిపించాలని బాధిత రైతులు కోరుతున్నారు..



## ఘనంగా వీరుల ఉత్సవాలను నిర్వహిస్తాం : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 17.పల్నాటి వీరుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కారంపూడి వీరుల దేవాలయాన్ని కావున ఆదివారం సందర్శించారు. ఈనెల 30 నుంచి ప్రారంభం కానున్న వీరుల ఉత్సవాల విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.



## లక్కిరెడ్డి పల్లె టిడిపి ఆఫీస్ లో సీఎం సోదరుని మృతికి కన్నీటినివాళి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రంలో నవంబర్ 17 లక్కిరెడ్డిపల్లి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యనుముల మదన్మోహన్ మాట్లాడుతూ.. రామ్మూర్తి నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటుని పేర్కొన్నారు. రామ్మూర్తి నాయుడు తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించాలని ఆయన సేవలు ఎన్నటికీ మరవలేమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యనమల మదనమోహన్ తో పాటు దండే శ్రీను, హేమంత్, మక్బూథ్, ముక్తార్ అహ్మద్, గంట వెంకట కృష్ణయ్య, ఏ టు జెడ్ విశ్వం, ఓబులేసు,అలీ, రియాజ్,డీలర్ అన్వర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు




## వైద్య విధుల్లో అలసత్వం.. ఐదుగురిపై వేటు

## ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహణలో తీవ్ర అలసత్వం

అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ నవంబర్ 16 జనసముద్రం న్యూస్ నంద్యాల జిల్లాలోని డోన్ మండలం కొత్తబురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐదుగురు వైద్య సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి ఆదివారం తెలిపారు.డోన్ మండలం కొత్త బురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించిన సి.నీలిమ, ఎఫ్ఎన్ఓ, మరియు డి. నాగరాజు, తోటిలను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.అలాగే, ఎలాంటి సెలవులు, ముందస్తు అనుమతి లేదా నోటీసు లేకుండా విధులకు హాజరుకాని%ా% ఎం.అన్నపూర్ణ, స్టాఫ్ నర్స్, బి.రేఖ, ఫార్మసిస్ట్, గ్రేడ్-2, ఎం.శంకరమ్మ, సీనియర్ అసిస్టెంట్ ఇలా మెత్తం ఐదుగురు వైద్య ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.



## పల్నాటి వీరుల మహెూత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, నవంబర్ 17, పల్నాడు జిల్లా, కారంపూడి.

ఈనెల 30 నుంచి ప్రారంభం కానున్న వీరుల ఉత్సవాల పోస్టర్ ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వీరుల ఉత్సవాల సందర్భంగా జరిగే ఎడ్ల బల ప్రదర్శన జరిగే స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురుస్వామి ఆధ్వర్యంలో అర్ధమండల ప్రకటన

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఎం మంగరాజు ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో సన్నిధిలో శ్రీ ఆంజనేయ స్వామిమాల కార్యక్రమం భాగంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో మరియు గురు స్వామి మామిళ్ళ రామకృష్ణ మిగిలిన స్వాములు మామిళ్ళ నాగరాజు తానికొండ శివ రాయి శివాజీ మామిళ్ళ శివ గుండుబోయినిన సాయి ఇలాగా అయ్యప్ప స్వాములు మరియు భవానీ మాలలు ఆధ్వర్యంలో తాటి యాకులుగూడెం రామాలయం సన్నిధిలో అర్ధం మండల కార్యక్రమం జరుగుతుంది ప్రకటన చేయడం జరిగింది



## మహిళా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

## కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం

జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)ఈనెల 19న జరగనున్న మహిళ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వరంగల్లో జరిగే మహిళా ఆశీర్వాద బహిరంగ సభకు జన సమీకరణ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, ప్రభుత్వం నిర్వహిస్తున్న అరు గ్యారంటీల పథకాలను ప్రతి ఒక్క కార్యకర్తకి అవగాహన కల్పించి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం ,కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవిర మోహన్ రావు, కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాసు ,జిల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావ సుధాకర్, వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి, ధరావత్ రాము నాయక్, అంబటి వెంకటనారాయణ కిసాన్ , మాజీ ఎంపీటీసీమాలోతు లింగ నాయక్, సక్రం నాయక్ ఆలయ ధర్మకర్త పత్తి వెంకన్న పాల్గొన్నారు.

## మా' డిమాండ్లను పరిష్కరించండి: వి హెచ్ పి యస్



జన సముద్రం న్యూస్, మిర్యాలగూడ, నవంబర్ 17: స్థానికంగా నియోజకవర్గ ఇంచార్జ్ కొత్త వెంకన్న అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సభా అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోర్ కమిటీ కో చైర్మన్ అందే రాంబాబు పాల్గొని మాట్లాడుతూ.. నవంబర్ 18 నుండి 23వ తేదీ వరకు చేయూత పెన్షన్ దారుల మహా ధర్నాలు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి చేయూత పింఛన్లు 4000 రూ, వికలాంగుల పింఛన్లు 6000 రూలు పెంచాలని అన్నారు. పెంచకపోతే నవంబర్ 26 న ఛలో హైదరాబాద్ నిర్వహిస్తామని తెలిపారు.ఆలోపు మా డిమాండ్లు పరిష్కరించాలని, లేనియెడల హైదరాబాదులో ఏం జరిగిన ముఖ్యమంత్రే బాధ్యత వహిం చాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అహ్మద్ ఖాన్, జిల్లా మహిళా అధ్యక్షు రాలు చైతన్య రెడ్డి,తాళ్లపల్లి సురేష్, పుట్టా నగేష్,నాగయ్య,శ్రీనివాస్, ఎండి ఖరిమ్ ,ఎండి సద్దాం, ఎస్.కె సమీర్, గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.



## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర ఇన్చార్జి జనసముద్రం దినపత్రిక ,నవంబర్ 17 రొల్ల మండలం జిఎన్ పాల్యం నివాసి ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ మంజునాథ్ సరిహద్దు కర్ణాటక ప్రాంతం తుముకూరు నందు నూతన గృహ నిర్మాణం చేయడంతో మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్యఅతిథిగా నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ గృహప్రవేశంలో ఏర్పాటు చేసిన పూజలు పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామికి టెక్నికల్ అసిస్టెంట్ మంజునాథ్ మరియు కుటుంబ సభ్యులు సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం కు చెందిన ప్రభుత్వ అధికారులు తోటి అధికారులు మరియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆశీర్వదించారు,



## కల్వల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ భూక్యా మురళీ నాయక్

మహబూబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 17 మహబూబాబాద్ జిల్లాకేసముద్రం మండలం కల్వల గ్రామంలో కేసముద్రం పిఏసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- ధాన్యం కొనుగోళ్లలో అవకతవకులు జరిగితే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురా వాలని సూచించారు.. రైతులు దళారుల చేతులకు మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, దన్నసరి సింగిల్ విండో బ్యాంక్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, బండారు దయాకర్, వేముల శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ అయూబ్ ఖన్, వీరన్న, అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పై కాలయాపన , నిర్లక్ష్యం , అలసత్వం , స్పందించని పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ సూపరింటెండెంట్ రమేష్ కుమార్ , సీఈవో కె.నరేందర్

జనసముద్రం న్యూస్ : నవంబర్ 17 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) పెద్దపల్లి జిల్లాకు చెందిన స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తాను మండల ప్రజా పరిషత్ కార్యాలయం పెద్దపల్లిలో విధులు నిర్వహిస్తున్న (ఓఎస్) అటెండర్ రవి తన విధులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాడని పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో అతనిపై ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు పై ఇంత వరకు విచారణ చేపట్టలేదని బొబ్బిలి సత్యనారాయణ తన ఫిర్యాదు పై జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళితే అక్కడ సీఈవో కె.నరేందర్ , సూపరిటెండెంట్ రమేష్ బాబు అందుబాటులో లేని సందర్భంలో తన ఫిర్యాదు పై ఏం జరిగిందో అని తెలుసుకోవాలని సీనియర్ అసిస్టెంట్ మహేష్ అడిగితే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని దరఖాస్తుదారుల పై మహేష్ ప్రవర్తన సరిగా లేదని ఏది ఏమైనా తన ఫిర్యాదు గురించి తెలుసుకోవాలని సూపరిటెండెంట్ రమేష్ బాబు కి ఫోన్ ద్వారా మాట్లాడితే వారు కూడా ఫిర్యాదు పై వివరణ ఇవ్వకుండా మీది ఒకటే పనా మాకు ? అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని అంతటితో బొబ్బిలి సత్యనారాయణ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సీఈవో కె.నరేందర్ కి ఫోన్ చేయగా వారు మొత్తానికే ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని , తాను గతంలో కూడా కలెక్టరేట్ ప్రజావాణిలో ఏ ఫిర్యాదులు చేసిన తన ఫిర్యాదులపై జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం కి విచారణకు వస్తే అట్టి దరఖాస్తులపై విచారణ ను కాలయాపన , నిర్లక్ష్యం , అలసత్వం ఆలస్యం చేస్తున్నారని సంబంధిత శాఖలకు విచారణకు గాని చర్యలకు గాని లేఖలు పంపించడం లేదని విచారణనను పెండింగ్ లో ఉంచుతున్నారని ఒక జిల్లా శాఖ అధికార కార్యాలయంలో ఇలా చేయడం హుందాతనం కాదని ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంగా పనిచేయాలని పారదర్శకత ఉండాలని అప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.



కొడంగల్ మండల్ నవంబర్ 17 జనసముద్రం న్యూస్. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని ఇంద్రనగర్ లో కుమ్మరి కిష్టయ్య మరియు బాలాజీ నగర్ లోని తలారి బుగ్గమ్మ అనారోగ్యంతో మృతి చెందినారు.కొద్దిసేపటి క్రితం కొడంగల్ మున్సిపల్ చైర్మన్ వీరి పార్థీవ దేహాలను కు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి, నిరుపేద కుటుంభం అయినా తలారి బుగ్గమ్మ కుటుంబ సభ్యులకు అంతక్రియాలకు తనవంతు సమయం చేసిన మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో తలారి శేఖర్,మోహన్,ఓం ప్రకాష్,విజయకుమార్ పాల్గొన్నారు.



## గ్రూప్ 3 పరీక్షలు అవంఛనీయ సంఘటనలు జరగకుండా బస్టాండు రైల్వే స్టేషన్ బాంబ్ స్క్వాడ్ తినఖీలు

మహబూబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 17 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలలో భాగంగా పరీక్షా కేంద్రాలు , బస్టాండ్ , ఎఫ్ ఆర్ వో సెంటర్ ,రైల్వే స్టేషన్ ,నెహ్రూ సెంటర్ ,తొర్రుర్ బస్ స్టాండ్ సెంటెర్ లలో బాంబ్ స్క్వాడ్ తినఖీలు నిర్వహించడం జరిగింది ఇ తనిఖీలు ఆర్ ఐ అడ్మిన్ జె.అనిల్ ఆధ్వర్యంలో బీడీ టీం సభ్యులు అంజయ్య ,రాజు ,కృష్ణ యాకయ్య లు పాల్గొన్నారు..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ దంపతులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 17

మహబూబాబాద్ పట్టణ కేంద్రం లోని ఏబి ఫంక్షన్ హాల్ నందు నెల్లికూదురు మండలం మదనతుర్తి గ్రామానికి చెందిన తోకల సరోజ- కీ "శే" వెంకన్న గార్ల కుమారుడు చి!! సంజయ్ చి"ల"సౌ సుమ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ దంపతులు.

# 56/1984 తరహా ఆర్డినెన్సును కేంద్రం జారి చేయాలి ? సిహెచ్ బస్వరాజ్

### రజకుల ఎస్సీ అంశంపై అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలు మాట్లాడాలి - గోపి రజక

జనసముద్రం న్యూస్:(నవంబర్ 17) హుజురాబాద్ ప్రతినిధి.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 56/ 1984 ఆర్డినెన్సును అధ్యాయనం చేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మిగతా 11 రాష్ట్రాలను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా ఆర్డినెన్సు జారీ చేసి దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేస్తున్న ధోభీలకు ఎస్సీ రిజర్వేషన్ అవకాశాన్ని కల్పించాలని గోపి రజక కోరారు. సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సి.యాదయ్య గొర్రెకల్,ఆందోల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిహెచ్.బస్వరాజ్,మండల అధ్యక్షురాలు సిహెచ్.పుష్పలత అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన మండల ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ బస్వరాజ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్,సిహెచ్.అశోక్ హాజరయ్యారు.ఈసందర్భంగా సిహెచ్ బస్వరాజ్ మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో టీడీపీ పార్టీ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో టీడీపీ ప్రభుత్వం వస్తే ఎస్సీ జాబితాలో చేర్చుతామని,తెలంగాణ బీజేపీ పార్టీ 2018 మ్యానిఫెస్టోలో బీజేపీ ప్రభుత్వం వస్తే ఎస్సీ జాబితాలో చేర్చుతామని అన్నారు కానీ



బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో రజకుల ఎస్సీ అంశాన్ని ఎందుకు లేవనెత్తడం లేదో,ఎస్సీ అంశంపై 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో మాట్లాడిన రేవంత్ రెడ్డి ఎందుకు ఆ దిశగా అడుగులు వేయడం లేదో రజక కులస్తులకు మూడు పార్టీలు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు.సమావేశానికి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.సాయి, సిహెచ్.పర్వరాజ్,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# మాదిగల ఆత్మీయ సమ్మేళనం సదస్సు జయప్రదం చేయండి

### ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య..

దామరచర్ల మండలం.నవంబర్ 17.(జనసముద్రం న్యూస్):మండల కేంద్రంలో మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సదస్సు ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్ పిఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ,ఎంఆర్ పిఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు పాల్గొన్నారు,అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నవంబర్ 23 వ తారీకున నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సును ప్రతి గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని వర్గీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను తిప్పుకొట్టటానికి మాదిగలంతా ఐక్యంగా పార్టీలకతీతంగా పాల్గొని వర్గీకరణ సాధించుకోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సందాల మధు మాదిగ,ఎంఆర్ పిఎస్ మండల ఇంచార్జ్ కోట చంద్రబాబు



మాదిగ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సందాల సదానందం,ఆకారపు గోపాల్, కొమ్ము దాసు,వట్టపు ఆశీర్వాదం,గద్దల కాశయ్య,ఆలంపల్లి వసంత,ఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకులు పోలేపల్లి గోపయ్య,సందాల బాబు,పరంగి సురేష్,సందాల బాలకృష్ణ,కోట ప్రసాద్, చంటి వెంకటేశ్వర్లు,కోట నడిపి సైదులు,కలమెల నాగయ్య,ప్రతాప్,బలుగూరి పౌలు,డీఎస్పీ మండల నాయకులు మల్లికార్జున మహారాజ్,ఎంఆర్ పిఎస్ మండల నాయకులు మంద ఆంజనేయులు,కోట శేఖర్,పొట్ట పాకు సైదులు,నల్లి నాగరాజు,రాపోలు అవినాష్ పాల్గొన్నారు.

# సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నేత ఖాద్రీ "టీఎస్ యుటిఎఫ్"లో చేరిక

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 17 నవంబర్ కరీంనగర్ పట్టణ కేంద్రం లోని స్థానిక వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షతన రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో.. ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డి, సంఘ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య,చావ రవి,కోశాధికారి లక్ష్మారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ సమక్షం లో ఆహ్వానం మేరకు ఎం.ఏ.ఖాద్రీ ఆదివారం "టీఎస్ యుటిఎఫ్"లో చేరిక. .ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ.... ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరంగా ఉద్యమించిన తీరు, చేసిన సేవలను గుర్తించినందున ఆహ్వానం మేరకు టీఎస్ యుటిఎఫ్ సంఘంలో చేరారని అన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లల సమాజం కోసం డిఎస్ సీ 2002 ఉపాధ్యాయులుకు, నోషనల్ ఇంక్రిమెంట్ తోపాటు పాత పెన్షన్ సాధించుటకై "(ప్రత్యేక డీఎస్ సీ పోరాట కమిటీ పెట్టి )"సీ పీ ఎస్ రద్దు కై పలురకాల ఉద్యమాల్లో పాల్గొనడం, డీఏ, ఐ ఆర్, పీఆర్సీ, ఫిట్ మెంట్, వివిధ పెండింగ్ బిల్లులు, జీపీఎఫ్ , టీఎస్జిఎల్ఐ , ఎలక్షన్ల మరుసటి రోజు సెలవు కోసం,ఎస్ సీ ఈ ఆర్ టి ఆధ్వర్యంలో లో జరుగు పలు శిక్షణ కార్యక్రమాల్లో సమయం మార్పు , వాయిదా,బడిబాట కార్యక్రమం వాయి దాలకై ,పలు రెమ్యునరేషన్ పెంచుట,చెల్లించుట,కారుణ్య నియామకాల కోసం ,ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతుల్లో పారదర్శకత కోసం,ఇన్కంట్యాక్స్ పరిమితి,పీఆర్సీ లో హెచ్ ఆర్ ఏ పెంచాలని, అక్రమ డిప్యుటేషన్ రద్దు కై,పాఠశాలల్లో స్కావెంజర్ నియమాలు, ఉచిత



విద్యుత్తుకై, పంచాయతీ కార్యదర్శులు, సమగ్ర శిక్ష లోని ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ పదవి విరమణ అనంతరం పొందు అన్ని రకాల ప్రయోజనాలకై నిరంతరంగా శ్రమించానన్నారు... .భవిష్యత్తులో రిటైర్డ్ మాజీ సంఘ నాయకులు గడ్డం అ శోక్, చీటీ ప్రతాప్ రావు, జిల్లా కమిటీ సభ్యులు ముక్కల కుమార్,ఎస్ కే జావిద్ జి .బబిత, బోద శ్రీనివాస్,శ్రీనివాస్ నాయక్ ల సహాయంతో..సంఘ నిర్మాణానికి, ఉపాధ్యాయుల హక్కులకోసం కృషి చేస్తానన్నారు.

# భారత రాజ్యాంగ రజతోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్ 17)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట టౌన్:- మహాత్మా జ్యోతిరావు పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ మరియు ప్రజా పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ నుండి జనవరి 26వ తేదీ వరకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న భారత రాజ్యాంగ రజతోత్సవాల పోస్టర్ ని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను ప్రజలందరికీ చేరేవిధంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్న సంస్థలకు అభినందనలు తెలిపారు.అదేవిధంగా 60 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలలో నేను కూడా భాగస్వామ్యం అవుతానని తెలిపారు.ఈనెల 26వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమయ్యే 60 రోజుల కార్యక్రమాలలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమాలలో భాగంగా పాఠశాల స్థాయి నుండి ఉన్నత విద్య కళాశాలలో సెమినార్లు సదస్సులు నిర్వహిస్తామని అదేవిధంగా గ్రామాలలోయువతతో కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నిధులు సురుపంగ





శివలింగం,బానోత్ భాస్కర్ నాయక్,ఇటుకల దేవేందర్ మాదిగ,కేసరి యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు రేగు బాలనర్సయ్య,బూడిద నాగరాజ్ పాల్గొన్నారు.



## జానపద, మిమిక్రీ కళాకారునికి ఘన సత్కారం సామజిక రుగ్మతలపై లంకా అలుపెరుగని పోరాటం

### జాతీయ బాలోత్సవ్ లో "పుతుంభాక, విద్య వేత్త ఆంజనబాబు


జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబరు 17,



మధిర పట్టణంలో గత రెండు రోజులు నుండి జరిగిన రామ భక్త సీతయ్య కళా పరిషత్ వారి 27వ జాతీయ బాలోత్సవ్ కార్యక్రమంలో ప్రముఖ జానపద మిమిక్రీ కళా కారుడు సామాజిక సేవకుడు "మధిర ఆశ మిత్ర "లంకా కొండ య్యను నిర్వహకులు పుతుంభక శ్రీ కృష్ణ ప్రసాద్ రావు, మధిర సాంస్కృతిక రథసారది మధిర బాబ్ల ప్రముఖ విద్యవేత్త శ్రీనిధి ఆంజనబాబు కళాకారులు పాకాల పాటి రోశయ్య మోహనరావు మార్వనీ భాయ్ సోని భాయ్ దినకార్ ప్రముఖ కొరియో గ్రాఫర్ నాగరాజు ఇతర కళా కారులు చేతుల మీదుగా ఘనంగా మెడల్, దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న హెచ్ఐవి /ఎయిడ్స్ మహమ్మారి తో పాటు ప్రస్తుతం మత్తు మందులకు యూవత అలవాటు పడి జీవితాలు పాడు చేసుకుంటు మాదక ద్రవ్యాలు గంజా, కో కైన్ ఇతర మత్తు మందులపై తనదైన శైలిలో ప్రజల్లో కీ దూసుకు పోయి అవగాహన నివారణ ప్రచారం చేయటం అని పలువురు ప్రముఖులు కొండ య్య సేవలు కొని యాడారు.ఇలా సమాజహితం కోసం పరితపిస్తున్న లంకా కొండ య్యను అనేక మంది మేధావులు ప్రముఖులు అభినందనలు తెలుపు తున్నారు.




## సాంస్కృతిక సారథి చైర్పర్సన్ వెన్నెలకు హార్దిక శుభాకాంక్షలు - జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్య రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి, నవంబర్, 17(జన సముద్రం న్యూస్):-తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ గా తూప్రాన్ ముద్దు బిడ్డ గద్దర్ అన్న కూతురు వెన్నెల ను నియమించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్య రాజ్ మాట్లాడుతూ ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచే 'తెలంగాణ సాంస్కృతిక సారథి'కి చైర్పర్సన్గా డాక్టర్ గుమ్మడి వెన్నెల గద్దర్ గారి కూతురు గారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినియమించిన సందర్భంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారికి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి గారికి స్థానిక మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ గారికి మరియు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ తూప్రాన్ ప్రాంతం కావడంతో తూప్రాన్ మండల్ కు ఎంతో గర్వకారణమని, ఒక గుర్తింపు అని తూప్రాన్ మండల ప్రజలంతా ఆనందడోలికల్లో మునిగి తేలుతున్నారని అన్నారు. వెన్నెలకు చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని ఒక ప్రకటనలో కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాసాల శ్రీనివాస్ యాదవ్ కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,మాజీ ఎంపిపి కేశవపట్నం రమేష్,మండల పార్టీ కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్,మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీ తారక రామ్ నగర్ 32 వార్డులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సీసీ రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి.అవైస్ చీస్తీ,వార్డు నాయకులు నరాల జంగయ్య,ఎండి మునీర్ బాయ్,ఉడుత సిద్ధులు,వార్డు స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన తుంబూరు దయాకర్ రెడ్డి, డా.కోట రాంబాబు

### పలు వివాహ కార్యక్రమాలకు హాజరు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబరు 17,



మధిర నియోజకవర్గంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు విస్తృతంగా పర్యటించారు. పర్యటనల్లో భాగంగా ముందుగా మధిర మండలం నిదానపురం, వంగవీడు మరియు బోనకల్ మండలం చిరునోముల మరియు ముదిగొండ మండలం పమ్మి, న్యూ లక్ష్మీపురం గ్రామాల్లో జరుగుతున్న వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి వారికి నూతన వస్త్రాలను కానుకగా అందించారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, దేవరపల్లి ఆనంతరెడ్డి, ఉమ్మినేని కృష్ణ, యన్నం కోటేశ్వరరావు, రంగా హనుమంత్ రావు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, కటికల సీతారామి రెడ్డి, యఱ్ఱగుంట రమేష్, నీలం సంజీవరెడ్డి, భూక్యా సైదా నాయక్, అమరవాది సత్యనారాయణ రెడ్డి, వాకదాని కన్నయ్య, ఐలూరి జనార్ధన్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, మీగడ శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, బాగం నాగేశ్వరరావు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## సైదాపూర్ చెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .గంగమ్మకు ప్రత్యేక పూజలు చేయడం కోసం విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు సొంత ఊరి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా చెరువులో పసుపు,కుంకమ్మ వేసి హారతులు ఇచ్చి పువ్వులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తుడుం దెబ్బ నాయకుడి గృహప్రవేశానికి హాజరైన ఆత్రం సుగుణక్క

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 17

ఆదిలాబాద్: తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమరం భీమ్ కాలనీలో నిర్మించిన నూతన గృహప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణక్క,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు.అంతకముందు భర్త భుజంగరావుతో కలిసి సుగుణక్క నూతన గృహంలో పూజలు చేసి,గణేష్ దంపతులకు ఆదివాసి సాంప్రదాయం ప్రకారం నూతన వస్త్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సునిల్ జాదవ్,సుభాష్ షిండే తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ జెండా ఎగరాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 17

మహబూబాబాద్ పట్టణ పరిధిలో సిపిఐ మున్సిపల్ ఎన్నికల 23 24 9 వార్డుల సన్నాహక సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథినేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం 23వ వార్డు పరిధిలోని భద్రన్న కాలనీ లో జరిగింది ఈ సమావేశానికి చింతకుంట్ల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ కి మెజార్టీ వార్డుల్లో గెలిపించండి అని అన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 23 24 9 వార్డుల్లో కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారన్నారు ఈ వార్డుల్లో గత ఎన్నికల్లో తక్కువ మెజార్టీతోటి సిపిఐ శ్రేణులు ఓడిపోయారని రాబోతున్నటువంటి ఎన్నికల్లో ఈ వార్డులలో జెండా ఎగరేయడం తప్పదని అన్నారు మహబూబాబాద్ మున్సిపాలిటీలో మెజార్టీ వార్డులలో గెలుచుకొని మున్సిపాలిటీపై ఎర్రజెండా ఎగిరేస్తామని అన్నారు సిపిఐ గెలిచిన వార్డుల్లో నిస్వార్థంగా ప్రజలకు పాలన అందిస్తున్నట్టు వారు తెలిపారు 2014లో నాడు 22 21 23 వార్డుల్లో గెలిచి నిజాయితీగా పనిచేశామన్నారు మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 22 36 వార్డుల్లో గెలిచి ప్రజల కోసం పనిచేస్తున్నామని తెలిపారు వార్డుల్లో నిధులు వచ్చినా రాకున్నా వేరే రూపకంగా ఎమ్మెల్సీల నిధులు ఎమ్మెల్యేల నిధులు మరీ తీసుకోవచ్చి అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు కరోనా కష్టకాలంలో వార్డుల్లో ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉందామన్నారు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడ్డామని అన్నారు రాబోతున్నటువంటి మున్సిపల్ ఎన్నికల్లో మానుకోటలో



ఉన్నటువంటి మెజార్టీ వార్డులలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు ఎంతమంది ఉన్నా ప్రజల కోసం కొట్లాడుతామని తెలిపారు గెలిచినా ఓడిన సిపిఐ ప్రజల పక్షం అని తెలిపారు గత ఎన్నికల్లో టిఆర్ఎస్ సిపిఐ గెలవకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా రెండు వార్డుల్లో గెలిచి ఏడు వార్డుల్లో అత్యల్పంగా తక్కువ మెజార్టీతోటి ఓడిపోయామన్నారు అయినా కూడా ఓడిపోయిన భయపడకుండా అనునిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ పని చేస్తున్నామని తెలిపారు, 22 24 9 వార్డుల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ మాలోతు రవీందర్ నాగెల్లి యాకమ్మ ఎండి మహమూద్, ఎర్రోజు పద్మ ఆలేటి మహేష్ భీమరాజు వెంకన్న, రామ్ చందర్ విక్రమ్ విజయ్ వీరేందర్ శ్రీకాంత్ పాల్ శ్రీనివాస్ నటరాజ్ అంజలి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జిహెచ్ఎంల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబుబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 17 మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక వేడుకల మందిరంలో తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల కౌన్సిల్ సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు చదువుతున్నారని వారిని ఉన్నత శిఖరాలకు తీసుకొచ్చే బాధ్యత ప్రధానోపాధ్యాయుల బాధ్యత అని అన్నారు అలాగే ప్రధానోపాధ్యాయుల సమస్యల లైన ప్రతి మండలానికి ఎంఈఓ పోస్ట్ ను అప్గ్రేడ్ చేసి సీనియర్ ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించుటకు. మరియు నియోజకవర్గానికి ఒక ఉప విద్యాశాఖ అధికారి ఉండే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తానని అన్నారు అలాగే పాఠశాలలో మౌలిక వసతులు కల్పించుట గాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమ్మ ఆదర్శ పాఠశాలలు పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వము పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వము 30 వేల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన ఘనత ప్రజాపాలన ప్రభుత్వాందేనని అలాగే 11000 ఉపాధ్యాయ పోస్టుల నియమకం చేపట్టి అన్నా మాట ప్రకారం నిలబెట్టుకున్నదని అన్నారు జిహెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్ మాట్లాడుతూ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలలో మధ్యాహ్నం భోజనం సంబంధించిన పెండింగ్ బిల్లుల వెంటనే చెల్లించాలని ఈ విషయంలో ఏజెన్సుల ద్వారా మధ్యాహ్నం భోజనం వడ్డించాలని మధ్యాహ్నం




భోజనం బాధ్యతల నుండి ఉపాధ్యాయుని తప్పించాలని కోరారు పాఠశాలల సంబంధించిన గ్రాంట్స్ ను ధరల ప్రకారం గ్రాంట్స్ పెంచాలని. రాష్ట్ర ప్రభుత్వము జిహెచ్ఎంఎల్ లకు వెంటనే సర్వీస్ రూల్స్ వర్తింపజేసి తదుపరి ప్రమోషన్ ఇప్పించాలని కోరారు ఈ కౌన్సిల్ సమావేశం లో జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చురాం నాయక అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందుల శ్రీరాములు. జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ వెంకటేశ్వర్లు ట్రెజరరీ సమ్మె వెంకటేశ్వర్లు హెడ్ కొటర్ సెక్రెటరీ శంకర్ నాయక్. బాలాజీ అనిత దేవి. ఫుల్ చంద్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు అనంతరం జిల్లాలోని నూతనముగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ లకు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించడం జరిగిందిఇట్లు జిహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్

# బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు రూ.500 కోట్ల నిధులు కేటాయించాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు 500 కోట్ల రూపాయల నిధులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.నిధుల విడుదల కోసం ఈనెల 20వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలోని "రైతు బజార్ దగ్గర " నిర్వహిస్తున్న "సామూహిక నిరసన దీక్షలో రైతులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఆదివారం సిపిఎం ఇంటింటి కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించడానికి నిర్మాణం చేపట్టిన బస్వాపూర్ ప్రాజెక్టు చివరి దశలో ఉన్నదని అన్నారు.గత పాలకులు నిర్వాసితులను ఆదుకోవడంలో విఫలమతే ఈ ప్రభుత్వం కూడా



నిర్వాసి తులను ఆదుకునే విషయంలో,ప్రాజెక్టును పూర్తి చేసే విషయంలో ఉదాసీనతతో వ్యవహరిస్తుందని అన్నారు.గతంలో రిజర్వాయర్లో కొన్ని నీళ్లు నింపడంతో బస్వాపురం ,ముత్తిరెడ్డిగూడెం ,గంగసానిపల్లి,రాయగిరి చెరువులు నింపడం వల్ల ఆయా గ్రామాల రైతులకు సాగుకు నీరు ఉపయోగపడిందని అన్నారు.కాని ఈ ప్రభుత్వము వచ్చిన తర్వాత బసవపురం రిజర్వాయర్ లోకి చుక్కనీరు కూడా తేవడం లేదని ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి,యాదగిరిగుట్ట మండలాలకు సంబంధించిన చెరువులు మాత్రం నింపుతున్నారని మరి ఈ ప్రాంతంలో ఎందుకు చెరువులను నింపడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం నీటితో ఈ ప్రాంత చెరువులను కూడా నింపాలని కోరారు.ముంపు గ్రామాలకు నష్టపరిహారంతో పాటు, ప్రాజెక్టు పూర్తి కోసం కూడా నిధులు విడుదల చేయాలని వీటి సాధన కోసమే సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు,రైతులు,వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు ముంపు గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్,గ్రామ కార్యదర్శి కూకుట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కేవలం రూ.20లకే రూ.2 లక్షల బెనిఫిట్.. మోడీ సర్కార్ అద్భుతమైన స్కీమ్

ఈ పథకంలో పాలసీదారు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.2 లక్షలు చెల్లిస్తారు. మరోవైపు ప్రమాదంలో పాలసీదారు రెండు కళ్లు పోగొట్టుకుంటే కుటుంబానికి రూ.2 లక్షలు చెల్లిస్తారు. అదే విధంగా రెండు చేతులు, రెండు కాళ్లు వైకల్యం కలిగి.. ప్రస్తుత కాలంలో చాలా మందికి అనారోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. భవిష్యత్ ప్రణాళికలో బీమా ఉండటం ఎంతో మేలు. చాలా మంది ఆదాయం లేకపోవడంతో బీమా కొనుగోలు చేయలేకపోతున్నారు. వాటిని దృష్టిలో ఉంచుకుని మోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి బీమా యోజనను తీసుకొచ్చింది. ఈ పథకంలో మీరు 20 రూపాయలకు 20 లక్షల రూపాయల బీమా పొందవచ్చు.



## గ్రూప్-3 పరీక్ష రాయడానికి వెళ్తున్న యువతకి రోడ్డు ప్రమాదం

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.17,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంకు చెందిన శృతి భువనగిరిలోని వెన్నెల కాలేజీలో గ్రూప్-3 పరీక్ష రాయడానికి వెళ్తుండగా అనాజిపురం వద్ద వారి బైక్ కి ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో శృతికి గాయాలయ్యాయి.చికిత్స చేయించుకుని తిరిగి పరీక్ష కేంద్రానికి వెళ్ళింది.కాగా సమయం ముగియడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వెను తిరిగింది.



## బ్యాంక్ లాకర్ కీ పోగొట్టుకున్నారా? అప్పుడేం చేయాలి? నిబంధనలు ఏంటి?

జాయింట్ లాకర్ హెూల్డర్ విషయంలో లాకర్‌ను తెరిచేటప్పుడు లేదా పగలగొట్టేటప్పుడు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలి. లేదా గైర్హాజరైన వ్యక్తి తరపున అనుమతి లేఖను బ్యాంకుకు సమర్పించాలి. బ్యాంక్ లాకర్ కీని కోల్పోయిన తర్వాత..సాధారణంగా కొన్ని విలువైన వస్తువులు లేదా పత్రాలను సురక్షితంగా ఉంచడానికి బ్యాంకుల్లో లాకర్లను తెరుస్తారు. ప్రతి లాకర్‌కు ప్రత్యేక కీ ఉంటుంది. ఇది సంబంధిత పత్రాలను సమర్పించి, బ్యాంక్ అనుమతితో లాకర్‌ను పర్యవేక్షించిన తర్వాత మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ లాకర్ కీలు లేదా లాకర్ సేవలకు సంబంధించి బ్యాంకులు వారి స్వంత నిబంధనలు, షరతులను కలిగి ఉంటాయి వీటిని తప్పనిసరిగా పాటించాలి. కానీ మీరు ఈ లాకర్ కీని పోగొట్టుకుంటే ఏమి జరుగుతుంది?మీరు మీ బ్యాంక్ లాకర్ కీని పోగొట్టుకుంటే, మీరు ముందుగా బ్యాంకుకు తెలియజేయాలి. దీని కోసం మీరు సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. అయితే కీ పోయిన తర్వాత లాకర్ ఆపరేట్ చేయలేరా? ప్రతి బ్యాంకు ప్రత్యామ్నాయ కీని ఏర్పాటు చేస్తుంది. లేదా అలాంటి సందర్భాలలో ఉపయోగించడానికి రెండవ లాకర్‌ను అందిస్తుంది. కీ అందుబాటులో లేనట్లయితే బ్యాంక్ లాకర్‌ను పగలగొట్టి, దానిలోని వస్తువులను లేదా పేపర్స్‌ను మరొక లాకర్‌కు పంపించాల్సి ఉంటుంది. ఇది మీకు కొత్త లాకర్‌కి మరో కీని ఇస్తుంది. అంతే కాదు, లాకర్‌ని పగలగొట్టడం, రిపేర్ చేయడం వంటి ఖర్చులను కూడా లాకర్ ఎవరి పేరు మీద జారీ అయ్యిందో వారే భరించాల్సి ఉంటుందని గుర్తించుకోవాలి.